క్లుప్తంగా

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ



మొక్కలు నాటుతున్న విద్యా కమిటీ చైర్మన్ సూర్యనారాయణ

డుంబ్రిగుడ: మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ ఉంటుందని కిల్లోగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం నగేష్ అన్నారు. మండలంలోని కిల్లోగుడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ టి.సూర్యనారాయణ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కూడా మొక్కలు నాటుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి

గంగవరం: రంపచోడవరం నియోజకవర్గంలో ఈనెల 17న నిర్వహించనున్న మాదిగ పల్లెలను పలకరిద్దాం అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత సంఘం నాయకుడు నిడమర్తి చినబాబు ఒక ప్రకటనలో కోరారు. ఇన్ఫార్మ్ ఇంటర్నేషనల్, దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న గంగవరం మండలం రాజవరం గ్రామం నుంచి రాజవొమ్మంగి వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కనకారావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు సుదర్శన్, రాష్ట్ర రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ , ఇన్ఫార్మ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు బాపిరాజు తదితరులు పాల్గొంటారని, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు. దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.

విజయవంతంగా నో స్కూల్ బ్యాగ్ డే



గంగవరం ఎంపీపీ పాఠశాలలో తయారుచేసిన ఆట వస్తువులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

గంగవరం: మండలంలో పలు ప్రాథమిక పాఠశాలల్లో నో స్కూల్ బ్యాగ్ డే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులచే చిత్రలేఖనం, మట్టితో బొమ్మలు, పేపర్ బొమ్మలు తదితర క్రాఫ్ట్ కళాకృతులను తయారుచేయించారు. బాల, బాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హెచ్ఎంలు ఎ.చిన్నారెడ్డి, ఎస్.వి జయలక్ష్మి, శ్రీనివాసదొర, టి.వి.రమణ తదితరులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

ప్రకృతి సాగుపై అవగాహన



పాలకొండలో శ్రీరాగి విధానంలో నాట్లు వేస్తున్న గిరిజన రైతులు

జి.మాడుగుల: మండలంలో కోరాపల్లి పంచాయతీ పాలకొండ గ్రామంలో శనివారం శ్రీరాగి, గులిరాగి పంట నాట్లు వేసే పద్ధతిపై గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతు సాధికార సంస్థ ఎం.నిట్టాపుట్టు ఇన్‌చార్జి ఎం.ప్రసాద్ మాట్లాడుతూ రైతు సాధారణ పద్ధతిలో 1ఎకరాకు 20 కిలోలు విత్తనాలు వినియోగం జరిగితే, ప్రకృతి సాగు ద్వారా ఒక ఎకరాకు పావు కిలో-అర కిలో విత్తనాలు సరిపోతాయని ఆయన చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు నాట్లు వేసుకోవాలని కోరారు. సాధారణ పద్ధతి కంటే అధిక దిగుబడి వస్తుందన్నారు. రాగి పంట ఆరోగ్యానికి ఎంతో మేలని ఆయన చెప్పారు.

ముగిసిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు

కొయ్యూరు: టీటీడీ, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుంచి నిర్వహించిన ఆధ్యాత్మిక సంస్కృతిక కార్యక్రమాలు శనివారం ముగిశాయి. పురాణ పండితులు చల్లా సత్యనారాయణ, ప్రవచనకర్త డి.పద్మరాజు ఆధ్వర్యంలో భగవద్గీత ప్రవచనం, కుంకుమ పూజలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. శ్రావణ మాసంలో మన్యంలోని పలు ప్రాంతాల్లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తామన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట



దుర్గంలో గిరిజనులకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, చిత్రంలో జెడ్పీటీసీ మత్స్యలింగం



మడిపల్లిలో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

- గ్రామాల్లో గడప గడపకు విశేష ఆదరణ
- ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, నాగులపల్లి ధనలక్ష్మిలకు ఘన స్వాగతం

హుకుంపేట: జగనన్న ప్రభుత్వంలో మన్యంలోని శివారు గ్రామాలన్నీ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, అన్ని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుర్గం పంచాయతీ కేంద్రంతో పాటు బంగారంగరువు, గొడ్డుమామిడి, పాలమామిడి, నేరేడివలస తదితర గ్రామల్లో ఆయన శనివారం పర్యటించారు. ఆయనకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లో 185 గడపలను ఆయన సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరించి, యోగ క్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నింటినీ అమలుచేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దుర్గం, బంగారంగరువు గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మిస్తున్నట్టు చెప్పారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం పార్టీలకతీతంగా, పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దుర్గం గ్రామంలోని గ్రామ సచివాలయం కోసం తన ఇంటిని కేటాయించిన యజమాని పెంటమ్మను ఎమ్మెల్యే అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. దుర్గం రహదారిని పరిశీలించారు. రోడ్డు అక్కడక్కడ దెబ్బతినడంతో వెంటనే మరమ్మతు చేయించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం, మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు ఒంటుబు శామ్యూల్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొండలరావు, యువజన విభాగ జిల్లా ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, సర్పంచ్‌లు పాతుని రవణమ్మ, లక్ష్మయ్య, ఎంపీటీసీ కిల్లో మీనా, నాయకులు ధర్మయ్యదొర, సత్యారావు, నారాయణ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దేవీపట్నం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పారదర్శకంగా, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను ఇంటింటికీ అందజేస్తోందని, శివారు గ్రామాలను అభివృద్ధి చేస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని మంటూరు పంచాయతీ మడిపల్లి, చెలకవీధి గ్రామాల్లో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 146 గడపలను ఎమ్మెల్యే ధనలక్ష్మి సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, అందిస్తున్న సుపరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీపీ కుంజం మురళీ, జెడ్పీటీసీ సభ్యురాలు శిరశం సత్యవేణి, సర్పంచ్ నాగరత్నం, నాయకులు బాబ్జి, మురళీ, సత్యనారాయణ, పెద్దబ్బాయిదొర, లక్ష్మణ్, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి



పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు

పాడేరు రూరల్ : గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ లైఫ్ టైం సభ్యుడు జి.గౌరీశంకర్ సూచించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం పాడేరు పట్టణంలోని గిరిజన గురుకుల పాఠశాల, లోచలిపుట్టు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పరిశుభ్రత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేతులు నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని, ప్రోటీన్లు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. అనారోగ్యం చేస్తే తక్షణమే వైద్య సేవలు పొందాలన్నారు. ఏజెన్సీలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను చేపడుతున్న సేవలను వివరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు పల్టాసింగి సూర్యారావు, లోహితాస్, పాఠశాల హెచ్ఎం శేషాద్రి, పీఈటీ ప్రభాకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి వినియోగంపై అవగాహన



అరకులోయలో విద్యార్థులకు నీటి వినియోగంపై అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

అరకులోయటౌన్:మండల కేంద్రంలోగల డిగ్రీ కళాశాలలోని శనివారం ఇండియా నెహ్రూ యువ కేంద్రం, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు నీటి వినియోగంపై కళాజాత ప్రదర్శన ద్వారా వివరించారు. నీటి పొదుపు, ఇంకుడు గుంతల వినియోగంపై కె.సిమోన్ బృందం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ నాయక్, రామకృష్ణ, సిబ్బంది విజయలక్ష్మి, నాగబాబు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు



డీటీ వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న సిబ్బంది తదితరులు

రంపచోడవరం: డిప్యూటీ తహసీల్దార్‌గా పాదిలి వెంకటేశ్వరరావు అందించిన సేవలు అభినందనీయమని తహసీల్దార్ పి.ఎస్.కుమార్ తదితరులు కొనియాడారు. బదిలీపై వెళ్తున్న వెంకటేశ్వరరావును స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డీటీ వెంకటేశ్వరరావుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. వీఆర్‌వో అసోసియేషన్ నాయకులు సత్యనారాయణ , గణపతిరెడ్డి, వెంకట్ రెడ్డి , రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రంపచోడవరం డివిజన్ కార్యదర్శి ఫయాజ్ భాషా, నాయకులు అక్రమ్, అలెగ్జాండర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా రహదారి పనులు



డుడుమ రోడ్డును పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి, నాయకులు తదితరులు

ముంచంగిపుట్టు: మండలంలోని పలు ప్రాంతాల్లో రహదారి పనులు శరవేగంగా జరుగుతున్నాయని వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి అన్నారు. మండలంలోని వనుగుమ్మ పంచాయతీ డుడుమ నుంచి వలైబీరు గ్రామం వరకు చేపడుతున్న తారురోడ్డు పనులను వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, సర్పంచ్ మిల్కి, నేతలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భాగ్యవతి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ హయాంలో మన్యంలోని అన్ని గ్రామాల్లో శరవేగంగా రహదారి పనులు జరుగుతున్నాయన్నారు. రోడ్డు సౌకర్యం కలగడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రహదారుల కోసం అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర చూపిన చొరవ మరువలేదన్నారు. గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

జోలాపుట్టు ఎంపీటీసీ సభ్యురాలు కమల, నాయకులు జగబందు, తిరుపతి, గ్రామ వలంటీర్లు దేవా, నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవలు మరువలేనివి



విద్యార్థులకు పుస్తకాలు అందిస్తున్న ఏఎంసీ డైరెక్టర్ కిరసాని రామదాసు..

ముంచంగిపుట్టు: స్వతంత్ర సమరయోధురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్ సేవలు మరువలేనివని అరకు మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ కిరసాని రామదాసు అన్నారు. స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-2లో శనివారం దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతిని కిరసాని శ్యాం సుందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు తదితర స్టేషనరీని పంపిణీ చేశారు. ఏఎంసీ డైరెక్టర్ రామదాసు మాట్లాడుతూ దుర్గాబాయి సేవలను ఆదర్శంగా తీసుకోవాలని, ఆమె ఆశయసాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పి.రాధాకృష్ణ, ఉపాధ్యాయులు, నాయకులు మోహనరావు, మోదకొండ తదితరులు పాల్గొన్నారు.

40 మందికి వైద్య పరీక్షలు



అప్పలరాజుపేటలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ లిఖిత

రాజవొమ్మంగి: మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ లిఖిత రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భిణులకు రక్తపరీక్షలు చేశారు. ఆరోగ్య సూత్రాలను తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. ఎంఎల్‌పీహెచ్ రామారావు, ఏఎన్ఎం భవాని, ఎంపీహెచ్ఈ నాగవాసు, ఎంపీహెచ్ఏ లక్ష్మణరావు, 104 అంబులెన్స్ డీఈఓ శ్రీనివాస్, పైలట్ కనకరాజు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



కించుమండలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, అధికారులు



కివర్లలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు



రంపచోడవరంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

డుంబ్రిగుడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లాలో పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా సత్వరమే ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని, అర్హులందరికీ ధ్రువీకరణ పత్రాలు మంజూరవుతున్నాయన్నారు. కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డుంబ్రిగుడ మండలం కించుమండ, కితలంగి పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, తహసీల్దార్ నాగమ్మ, ఎంపీడీవో ఉషారాణి, జెడ్పీటీసీ సభ్యురాలు చట్టారి జానకమ్మ, వైస్ ఎంపీపీ ఆనందరావు, నాయకులు సింహాచలం, సర్పంచ్‌లు సుబ్బారావు, చెల్లమ్మ, ఎంపీటీసీలు విజయ, పద్మ, వైస్ సర్పంచ్ జగ్గునాయుడు తదితరులు పాల్గొన్నారు



బోలగొండలో ధ్రువీకరణ పత్రాలు అందుకున్న గ్రామస్తులు, చిత్రంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

అనంతగిరి: మండలంలోని కివర్ల పంచాయతీలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి పాల్గొన్నారు. ఇందులో భాగంగా 360 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైస్ ఎంపీపీ శకుంతల, ఎంపీడీవో కుమార్, ఆర్ఐ నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలోని జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలో 16 సచివాలయాలు ఉండగా ఇప్పటి వరకు ఎనిమిది సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తి తెలిపారు. ఇప్పటి వరకు 3472 మందికి కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేశామన్నారు. బోలగుండ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో 550 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మీ, సర్పంచ్ పల్లల సీతమ్మ, ఎంపీటీసీ బచ్చల మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విస్తారంగా పసుపు సాగు

- కలిసొచ్చిన రైతు భరోసా సాయం
- ఆశాజనకంగా పైరు
- ఆనందంలో గిరిజన రైతులు



బరడలో సాగులో ఉన్న పసుపు పంట

ముంచంగిపుట్టు: ముంచంగిపుట్టు మండలంలో 23 పంచాయతీల్లో 376 గ్రామాల్లో పసుపు పంట సాగు విస్తారంగా గిరిజనులు చేపడుతున్నారు. గత ఏడాది పసుపు ధర ఆశించిన స్థాయిలో ఉండడంతో ఈ ఏడాది పసుపు పంట సాగుపై గిరిజనులు అధిక దృష్టి పెట్టారు. ప్రతి గ్రామంలోను ఇళ్లకు సమీపంలో పసుపు పంట గిరిజనులు అధికంగా వేశారు. మండల వ్యాప్తంగా సుమారు 1375 ఎకరాల్లో పసుపు పంటను గిరిజన రైతులు సాగు చేస్తున్నట్టు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. మన్యం పసుపునకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఎటువంటి రసాయనాలు లేకుండా సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న మన్యంలో పసుపు దేశీయ మార్కెట్‌లో బాగా అమ్మకాలు జరుగుతున్నాయి. ఏటా రైతుల వద్దకు మైదాన ప్రాంత వ్యాపారులు వచ్చి పసుపును కొనుగోలు చేస్తుంటారు. ఈ ఏడాది వాతావరణం కలిసి రావడంతో పాటు ప్రభుత్వం సకాలంలో రైతు భరోసా సొమ్ము అందించడంతో రైతులు పసుపు సాగు విస్తారంగా చేపట్టారు. గతేడాది కంటే ఎక్కువ విస్తీర్ణంలో పసుపు సాగులో ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. గతంలో అప్పులు చేసి పంట పండించే వాళ్లమని, దిగుబడి తగ్గితే అప్పులు చెల్లించేందుకు నానా అవస్థలు పడేవారమని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని గిరిజన రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం సకాలంలో రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందిస్తుండడంతో ఎటువంటి ఇబ్బందులు లేవని చెబుతున్నారు. గతేడాది మార్కెట్ పసుపు కిలో ధర రూ.130లకు పైగా అమ్ముడైందని ఇప్పుడు మరింత ధర పెరిగే అవకాశముందని గిరిజన రైతుల ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

కాలనీవాసుల ఔదార్యం



శ్రీనుకు ఆర్థిక సాయమందిస్తున్న కాలనీ వాసులు, నాయకులు

అరకులోయటౌన్: మండల కేంద్రంలోని సీ-కాలనీలో నివాసముంటున్న శ్రీను అనే వ్యక్తి కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. ఆయన చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు శ్రీను కుటుంబాన్ని తమ వంతు ఆదుకునేందుకు ముందుకొచ్చారు. కాలనీవాసులు తమకు తోచిన సాయాన్ని అందజేస్తున్నారు. ఇందులో భాగంగా సేకరించిన విరాళాన్ని శ్రీనుకు శనివారం అందజేశారు. పేద కుటుంబానికి చెందిన రోగికి వైద్యం కోసం సాయం చేయాలని పలువురు కాలనీవాసులు కోరుతున్నారు. కాలనీ వాసులతో పాటు నాయకులు సమరెడ్డి రఘునాథ్, సుబ్బారావు, వెంకటరావు, బాలాజీ, ఆనంద్, ముత్యాలు, కోటి తదితరులున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



గిరిజనులతో మాట్లాడుతున్న డీఈఈ రుక్మాంగరాజు

చింతపల్లిరూరల్: కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సాడిపేట వీధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్టు ఆర్‌డబ్ల్యూస్ డీఈఈ రుక్మాంగరాజు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం సాడిపేట గిరిజనులు స్పందన కార్యక్రమంలో నీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారని, దీనిపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారన్నారు.ఈ సందర్భంగా శనివారం అధికారులు సాడిపేటను సందర్శించారు. అక్కడ పాడైన బోర్లకు మరమ్మతు పనులు చేయిస్తామన్నారు. జేజేఎం పనులు కూడా సకాలంలో పూర్తి చేసి పూర్తిస్థాయిలో నీటిని ఇంటింటికి అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏఈ స్వర్ణలత, జూనియర్ అసిస్టెంట్ కిరణ్ తదితరలు పాల్గొన్నారు.

రైతులకు మొక్కల పంపిణీ



పెదలోచలిలో రైతులకు మొక్కలు అందజేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ మల్లేశ్వరరావు

జి.మాడుగుల: ఉపాధి హామీ పథకం కింద గిరిజన రైతులకు అందిస్తున్న వివిధ జాతుల మొక్కలు వినియోగించుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ కె.మల్లేశ్వరరావు తెలిపారు. మండలంలో పెదలోచలి పంచాయతీలో 12 ఎకరాలకు సపోటా, 15ఎకరాలకు సిల్వర్‌ఓక్ మొక్కలు, 9ఎకరాలకు కమల మొక్కలను శనివారం గిరిజన రైతులకు ఆయన పంపిణీ చేశారు. రైతులు తమ భూముల్లో ఉపాధి హామీ పథకంలో అందించిన మొక్కలను నాటి వాటి ద్వారా దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మత్స్యలింగం, రైతులు పాల్గొన్నారు.

సమస్యలపై వినతి

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో గిరి పోషణ అంగన్‌వాడీ సిబ్బంది ఐద్వా ఆధ్వర్యంలో శనివారం ఆందళన చేశారు. బకాయి జీతాలు చెల్లించాలని కోరారు. అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఈశ్వరి, విజయ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.